క్లుప్తంగా

గురుకులాల్లో కనీస సౌకర్యాలు కరువు

తుంగతుర్తి : గురుకులాల్లో కనీస సౌకర్యాలు కరువైనట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పరిస్థితి అధ్వానంగా తయారైందని స్థానిక గిరిజన పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే బాత్రూంలు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్ధం పడుతుందన్నారు. పాఠశాల ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులు చదువులకు ఆటంకం కలుగుతుందని అనేక గురుకులాల్లో అపరిశుభ్రత కొట్టుమిటాడుతున్నాయన్నారు. గురుకులాల విద్యార్థుల పరిస్థితులను చక్కబెట్టేనాథుడే లేడని విద్యార్థులను పట్టించుకునే నాథుడే లేడన్నారు. పర్యవేక్షణలోపం విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. జైల్ల కంటే గురుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకులాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

తాళ్లగడ్డలో వైద్యశిబిరం

సూర్యాపేట : పట్టణంలోని తాళ్లగడ్డ పాత డీఎస్పీ ఆఫీస్ సందులో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని యువ డాక్టర్ బూర శివ కుమార్ గౌడ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కేక్కిరేణి సత్యనారాయణ, బూర వెంకన్న, డాక్టర్లు అయిత గోని సందీప్, వట్టి కొండ త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

సూర్యాపేట అర్బన్ : కేసీగుప్తా జయంతి వాసవి వారోత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో నిరుపేత ఆర్యవైశ్యులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేబినెట్ సెక్రటరీ కేబినేట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, తోణుకునూరి సంతోష్, మిర్యాల సుధాకర్, మిట్టపల్లి రమేష్, కలకోట లక్ష్మయ్య, బుద్ధ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్, ఓరుగంటి సంతోష్, లకుమారపు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో వివిధ వీధుల్లో ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరు కాగా బుధవారం ఆయన పనులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, నాయకులు చినతిరుమలరావు, వెంకట్‌రెడ్డి, యాదవరెడ్డి, శేఖర్, వెంకట్‌రెడ్డి, వీరారెడ్డి, భాస్కర్, వెంకన్న, బాలరాజు, జితేందర్‌రెడ్డి, ఇబ్రాయిల్, కృష్ణయ్య, సోమయ్య, కర్ణాకర్, రవీందర్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

నూతనకల్ : మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైఖ్య కమిటీ సభ్యులు (టీఏఎస్ఎస్) బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ పిల్లలను సుదూర ప్రాంతాలకు పంపించి విద్యాబుద్ధులు నేర్పించడం లేదని మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఉన్నట్లయితే ఉన్నత చదువులు చదవడానికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో టీఏఎస్ఎస్ కమిటీ సభ్యులు శివ, మహేష్, స్రవంతి, లలిత, సుజాత, భవ్య, శ్రీదేవి, ఉదయశ్రీ, భావన, ఉమా పాల్గొన్నారు.

పాడి గేదె అపహరణ

చివ్వెంల(సూర్యాపేట): గుర్తుతెలియని దుండగులు పాడి గేదెను అపహరించారు. ఈ ఘటన చివ్వెంల మండల పరిధిలోని గాయంవారిగూడెం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాయంవారిగూడెం గ్రామానికి చెందిన పాలడుగు శ్రీను తన పాడి గేదెను మంగళవారం రాత్రి ఇంట్లో కట్టేయగా.. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బుధవారం తెల్లవారుజామున లేచి చూసేసరికి గేదె కనిపించకపోవడంతో శ్రీను పరిసర ప్రాంతాల్లో వెతికాడు. ఎక్కడా ఆచూకీ లభించలేదు. కొంతమంది వ్యక్తులు గేదెను మినీ డీసీఎంలో ఎక్కించి సంతకు తరలిస్తున్నట్లుగా గ్రామం నుంచి సూర్యాపేట–దంతాలపల్లి రహదారిలో ఉన్న కిరాణా షాపు సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు పాలడుగు శ్రీను కుమారుడు గుర్తించాడు. అపహరించిన వ్యక్తులు తమ గ్రామానికి చెందిన పశువుల వ్యాపారులేనని బాధితులు ఆరోపిస్తున్నారు.

రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేదెన్నడో..

- 11నెలలుగా కొనసాగుతున్న తిమ్మాపురం–సంగెం రోడ్డు పనులు
- కోడూరు వద్ద ఆగిన వంతెన నిర్మాణం
- వర్షాలు పడితే రాకపోకలు బంద్
- పనులు పూర్తిచేయాలని వేడుకోలు



వంతెన నిర్మించాల్సిన ప్రదేశం ఇదే..



నిర్మాణ పనులు కొనసాగుతున్న కల్వర్టు

అర్వపల్లి : నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే మండలంలోని తిమ్మాపురం–సంగెం రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఈ విస్తరణ పనులు ఏడాది కాలంలో పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికే పనులు ప్రారంభమై 11నెలలు కావస్తుంది. గతేడాది నవంబర్‌లో ఈ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే సీఆర్ఆర్ కింద రూ.20 కోట్లు మంజూరు కాగా 13కిలో మీటర్ల రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు.

మొదలు కాని వంతెన నిర్మాణం

మండలంలోని కోడూరు వద్ద ప్రధాన వంతెన నిర్మాణ పనులు ఇంకా మొదలు కాలేదు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోడూరు వాగు వరద ఉధృతికి ఈ రహదారిపై ఐదు రోజుల పాటు రాకపోకలు నిలిచాయి. ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి విస్తరణలో భాగంగా 13 కిలోమీటర్లుకు గాను సగం వరకు బీటీ నిర్మాణం చేపట్టారు. మిగిలిన రహదారి సగం బీటీ పనులు చేపట్టాలి. రహదారిపై 30వరకు కల్వర్టులను నిర్మించారు. అయితే వర్షాలు పడుతున్నందున పనులు ప్రస్తుతం ఆగిపోయాయని త్వరలో ప్రారంభిస్తామని, మరో రెండు నెలల్లో పనులు పూర్తిచేస్తామని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



ఇటీవల పడిన భారీ వర్షాలకు వాగు పొంగి ప్రవహించడంతో వారం రోజుల పాటు కోడూరు గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వంతెన నిర్మించి రోడ్డు బీటీ పనులను వెంటనే పూర్తిచేయాలి. – లింగస్వామి, కోడూరు

గిరిజన కళాశాలలో వన మహోత్సవం



కళాశాలలో విద్యార్థులతో మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హనుమంతరెడ్డి

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హనుమంతరెడ్డి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. కళాశాల విద్యార్థులకు పర్యావరణ, పరిరక్షణ, శుభ్రత పారిశుద్ధ్యం ప్రాధాన్యం తెలియజేస్తూ మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి విద్యార్థులు కూడా మొక్కల నాటాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపక బృందంతో సమావేశమై పట్టణ అభివృద్ధికి యువత పాత్ర సామాజిక బాధ్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాలను చేరుకోవడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ నిరంతర సాధన చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ వన మహోత్సవం తమ కళాశాలలో నిర్వహించినందుకు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగుండ్ల శ్రీనివాస్, నర్సరీ ఇంచార్జ్ ఎం.డి వాసిస్ అహ్మద్, వసుంధర, అధ్యాపకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఆత్మకూరు (ఎస్) : ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



తిమ్మాపురంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సాయం పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని శెట్టిగూడెం, హాస్లతండా గ్రామాల్లో మంజూరైన 14 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపగాని పెద్ద వెంకన్న, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు శిగ శ్రీను, జమండ్ల సత్యనారాయణ, పాపయ్యగౌడ్, గౌస్, శాంతయ్య, మల్లేష్ గౌడ్, గజ్జి శంకర్, గుండెపల్లి ఉపేందర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తిమ్మాపురం, పాండ్యానాయక్ తండా, బులాకి తండా, జంటాబావ్ సింగ్ తండాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, పట్టణ అధ్యక్షుడు అంజాద్ ఆలీ, చింతమళ్ల రమేష్, ఎలిమినేటి అభినయ్, నాగు నాయక్, చత్రు నాయక్, మహేందర్ నాయక్, సోమాని యల్కపల్లి వెంకన్న, హరిబాబు, నవీన్ నాయక్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను బుధవారం లబ్ధిదారులకు పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొణతం వెంకట్‌రెడ్డి, నల్లగుంట్ల నాగేందర్, రాములు, కోనేటి వెంకన్న, నాగార్జున్, కె.వెంకన్న, డాక్టర్ వెంకన్న, సైదులు, రవీందర్, జె.వెంకన్న, కరుణాకర్, సుదర్శన్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

నాగారం : రెవెన్యూ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ వేణుమాధవరావు హెచ్చరించారు. రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులపై రెవెన్యూ సిబ్బంది దురుసుగా ప్రవరిస్తూ, నెలల తరబడి దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతున్నారని, పైసలిస్తేనే పనులు చేస్తున్నారని పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆయన బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడినా ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తు దారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సమస్యను పరిష్కరించాలన్నారు. ఆయనతో పాటు తహసీల్దార్ హరికిషోర్ శర్మ, డీటీ షాహిన్‌భేగం, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

పెన్‌పహాడ్ : డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో సీపీఎం సమస్యల అధ్యయన పోరుబాట కార్యక్రమంలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 100ఇళ్లల్లో సుమారు 400మంది ఉంటున్నారన్నారు. వారికి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగరీథ నీటితో పాటు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మణెమ్మ, నాగమ్మ, సంధ్య, వెంకటమ్మ, రేణుక మట్టయ్య పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వెంకటేశ్వర్లు

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఎస్‌యూ నాయకులు

సూర్యాపేటటౌన్ : విద్యారంగంలో దోపిడీని అరికట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అవుల నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని రైతు బజార్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వివిధ డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను అందించే బాధ్యత నుంచి తప్పుకొని పూర్తిగా వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే పాఠశాలల నుండి యూనివర్సిటీల వరకు నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను, మెస్ బకాయిలను విడుదల చేయాలన్నారు. అందరికీ సమానమైన, నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి శ్యామ్, ఎ.భరత్ కుమార్, షేక్ సజిత్ పాష, కుమార్, చందు, అభినవ్, నగేష్, పృథ్వీ, గణేష్ పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న జిల్లా జడ్జి లక్ష్మీశారద, తదితరులు

సూర్యాపేట : ప్రజలందరూ దేవుడిని భక్తిశ్రద్ధలతో పూజించి సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా జడ్జి లక్ష్మీ శారద కోరారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఒకటో వార్డు జీఎంఆర్ టౌన్‌షిప్ కీర్తి నగర్ కుడ కుడలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతరెడ్డి రామలింగారెడ్డి, నామాల వీరయ్య, కమిటీ సభ్యులు సాయిరెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్, ఉపేందర్ రెడ్డి, సతీష్ కుమార్, సుధాకర్ రెడ్డి, మురళీకృష్ణ, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పద్మ, అరుణ, రజని, శ్రీదేవి, మాధవి, సంధ్య పాల్గొన్నారు.

రైతులు ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలి



ఆత్మకూరు(ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులు ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద దేశాలకు తలొగ్గి ఇటీవల పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ నిర్ణయంతో రైతాంగాన్ని ఆత్మహత్యలకు నెట్టేసినట్లయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య లపావత్ గాంధీ, లపావత్ రవి, లింగా నాయక్, వెంకన్న, దరఖాన్ రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం అఖిలభారత రైతు కూలి సంఘం, సంయుక్త కిసాన్‌మోర్చల ఆధ్వర్యంలో బుధవారం అర్వపల్లిలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఏఐకెఎంఎస్ నాయకులు పోలెబోయిన పెదలింగయ్య, బయ్యన్న, లింగంపల్లి విజయ్, నాగేంద్ర, యాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావు, బాబురావులను సస్పెండ్ చేయాలి

సూర్యాపేట : ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలంటున్న ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, సోయం బాబురావులను కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆలిండియా బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు నాగు నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టుకు వెళ్లడమే కాకుండా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. లంబాడీలపై కుట్రలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. లంబాడీల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీలో ఉంటూ లంబాడీ వర్గంపై విషం చిమ్మడం హేయమైన చర్య అన్నారు. ఆయన వెంట ఏఐబీఎస్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వాంకుడోతు బాలు నాయక్, ఉపాధ్యక్షులు బానోతు నాగు నాయక్, వీరన్న నాయక్, శ్రీకాంత్ నాయక్ ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చివ్వెంల(సూర్యాపేట) : ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టపల్లి సైదులు మాట్లాడుతూ ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 2 వరకు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అనేక సమస్యలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల వల్ల పత్తి, వరి పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్ట పోయారని, పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రకాశ్‌రావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఇట్టమళ్ల స్టాలిన్, బొప్పని సులేమాన్, బచ్చలకూరి రాంచరణ్, జానయ్య, బాబు, ఎర్రుపల అమ్మయ్య, యేసు, నవీన్, భద్రయ్య పాల్గొన్నారు.

రామలింగయ్య మృతి సీపీఐకి తీరని లోటు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన సీపీఐ మండల నాయకుడు రామలింగం మృతి ఆ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఖాసీంపేట గ్రామంలో నిర్వహించిన రామలింగం సంతాప సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కేవీఎల్, ధనుంజనాయుడు, బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, అనంతుల మలేశ్వరీ, ఖమ్మంపాటి అంతయ్య, రాము, రాజు, శ్రీను, లింగయ్య, పాష, పద్మ, రేఖ, హేమలత, లింగయ్య తదితరుల పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



ఎంపీడీఓ జానయ్యకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కేవలం రూ.9500 ఇస్తూ అది కూడా ప్రతి నెలా ఇవ్వడం లేదన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీను మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఏడాదికి రెండు జతల బట్టలు, చెప్పులు, పండుగ సెలవులు, నేరుగా వర్కర్ ఖాతాలో వేతనాలు వేయాలని, కేటగిరీ వైజ్‌గా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎంపీడీఓ జానయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, నర్సయ్య, రణపంగ వెంకన్న, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే

పెన్‌పహాడ్ : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమేనని తహసీల్దార్ లాలు, ఎంఈఓ నకిరేకంటి రవి, ఎస్ఐ గోపికృష్ణలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజీపురం పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలుర అండర్–14, అండర్ –17 మండల స్థాయి క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్రాం, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కోడి లింగయ్య, పీడీలు ప్రమీల, మధుసూధన్‌రెడ్డి, సునిత, రవి, రమేష్, మైసయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాలు

యూరియా కొరత లేకుండా చూడాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయికులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : జిల్లాలో నెలకొన్న యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ మాస్‌లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. పాలక వర్గాలు వ్యవసాయంపై సమగ్ర ప్రణాళిక చేయక పోవడం వల్ల రైతాంగం అనేక సమస్యలకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మన్న, కొండయ్య, సుధాకర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

నాగారం : శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఏఎస్ఐ భగవాన్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో గణేశ్ మండపం వద్ద భక్తులకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గణేశ్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గణేశ్ మండపాల వద్ద పూజలు, అన్నదానం



సూర్యాపేట పట్టణంలోని పదో వార్డులో గణనాథునికి పూజలు చేస్తున్న ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తదితరులు



సూర్యాపేట : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



తుంగతుర్తి : శారదనగర్‌లో..